



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 258 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 23 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :258 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 23 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







## అగ్ని-1 క్షిపణి ప్రయోగం సక్సెస్.. రైలు నుంచీ ప్రయోగించే సామర్థ్యం సాధించిన భారత్

- అగ్ని-1 స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం
- ఒడిశాలోని చాందీపూర్ నుంచి శుక్రవారం ఈ పరీక్ష నిర్వహణ
- రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణి ప్రయోగం కూడా సక్సెస్
- రైలు ద్వారా క్షిపణిని ప్రయోగించే సామర్థ్యం సాధించిన కొద్ది దేశాల జాబితాలో భారత్
- డీఆర్డీఓ, సైనిక బలగాలను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

- మిగతా 2లో




## ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదా... బ్యాంకింగ్ సేవలు యథాతథం!

- మే 25, 26 తేదీల్లో జరగాల్సిన ఎస్బీఐ సమ్మె వాయిదా
- యాజమాన్యంతో చర్చలు సఫలం కావడంతో ఉద్యోగ సంఘాల నిర్ణయం
- అన్ని బ్రాంచీలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపిన ఎస్బీఐ
- సిబ్బంది కొరత, ఔట్‌సోర్సింగ్ వంటి సమస్యలపై సమ్మెకు పిలుపు
- సమ్మె వాయిదాతో ఖాతాదారులకు తప్పిన ఇబ్బందులు

- మిగతా 2లో

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్...

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో, చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు

- మిగతా 2లో



## వచ్చే నెలలో చంద్రబాబు, లోకేష్ సింగపూర్ పర్యటన

- మూడు రోజుల పాటు సింగపూర్ లో చంద్రబాబు, లోకేష్ పర్యటన
- జూన్ 14 నుంచి 16 వరకు పర్యటన
- వరల్డ్ సిటీస్ సమ్మిట్‌కు హాజరు
- ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే పర్యటన లక్ష్యం

- మిగతా 2లో

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా


- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు



పెన్ పవర్ డెస్క్:మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాం డ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్ గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది.

- మిగతా 2లో

## ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి



- ఎవరెస్ట్ బేస్ క్యాంపు వైపు తిరిగి వస్తుండగా మృతి
- మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తింపు
- పయనీర్ అడ్వెంచర్స్‌కు చెందిన పర్వతారోహకులుగా వెల్లడి

## ఏపీలో మండుతున్న ఎండలు, ఉక్కపోతతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి

- పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో నిన్న 48 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత
- రోహిణి కార్తె కంటే ముందే మండుతున్న ఎండలు
- తెలంగాణలో అత్యధిక జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

- మిగతా 2లో



# ఎడిటర్ వ్యూ

## మోడీ హింట్ ఇచ్చేశారా... అవుట్ అయ్యేది ఎవరు ?

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా రెండేళ్ళ పాలన పూర్తి అయింది. మూడవసారి అధికార్మలోకి వచ్చిన తరువాత తొలి రెండేళ్ల పాలన మీద సమగ్రమైన సమీక్ష అయితే తాజాగా జరిగిన మంత్రి వర్గ సమావేశంలో జరిగింది అని అంటున్నారు. ఏకంగా దాదాపుగా అయిదు గంటల పాటు సుదీర్ఘమైన భేటీ జరిగింది అని అంటున్నారు. ఇంతటి కీలకమైన లాంగ్ టెర్మ్ భేటీ అయితే గతంలో ఎపుడూ జరగలేదు, గరిష్టంగా మూడు గంటల పాటు మాత్రమే మంత్రి వర్గ సమావేశాలు గతంలో జరిగాయి. మరి ఇంతటి సుదీర్ఘమైన సమావేశం ద్వారా ఏమి చెప్పారు మంత్రులకు ఏ విధంగా దిశా నిర్దేశం చేశారు అన్నదే ఢిల్లీ సర్కిల్స్ లో ప్రస్తుతం బిగ్ పొలిటికల్ డిబేట్ గా సాగుతోంది.

**పని తీరు మారాలి :**

మంత్రుల పనితీరు మారాలని ప్రధాని కోరారని అంటున్నారు. అంతే కాదు ఫైళ్ళ క్లియరెన్స్ విషయంలో వేగం పెరగాలని ఆయన సూచించారు అని అంటున్నారు. అలాగే మంత్రులు తమ పని తీరులో కొత్త దనం చూపించాలని శాఖా పరంగా సంస్కరణలను కూడా కొత్తవి ఆవిష్కరించాలని ప్రధాని సూచించారు అని అంటున్నారు. అలాగే అలసత్వం వద్దని కూడా పేర్కొన్నట్లుగా తెలుస్తోంది.

**విభేదాలు వద్దు :**

అదే సమయంలో విభేదాలు వద్దని శాఖాపరంగా అంతా నిబద్ధతో పనిచేయాలని 2047 లక్ష్యాన్ని పెట్టుకుని ఉత్సాహంగా ముందుకు సాగాలని మోడీ కోరారు. పెండింగ్ అన్న మాటే వినిపించకూడదని మోడీ మంత్రులకు స్పష్టం చేసినట్లుగా చెప్పారు. ఈ రోజే అధికారంలోకి వచ్చామన్న హుషార్ తో పనిచేయాలని ఆయన కోరారు శాఖాపరంగా ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు తీసుకుని రావాలని కూడా ఆయన కోరారని అంటున్నారు.

**అంచనాలతో రెడీనా :**

ఇదిలా ఉంటే ఈ ఏడాదిలో మోడీ అధ్యక్షతన జరిగిన పూర్తి స్థాయి మంత్రి వర్గ సమావేశం ఇదే అని అంటున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ మంత్రులతో పాటు ఇండిపెండెంట్ చార్జితో ఉన్న మంత్రులు సహాయ మంత్రులు మొత్తం 71 మంది దాకా హాజరయ్యారని అంటున్నారు. అందరినీ పిలిచి మరీ మోడీ పనితీరు గురించి వివరించారు అంటే కచ్చితంగా కేంద్ర పెద్దల వద్ద మంత్రుల పనితీరు మీద అంచనాలు ఉన్నాయని అంటున్నారు. ఒక విధంగా హింట్ ఇచ్చారా అన్న చర్చ కూడా సాగుతోంది. పని తీరు మెరుగుపరచుకోఅవలని కోరడం అంటే కొందరికి ఉధ్వాసన తప్పదా అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో ఇన్ ఎవరు అన్నది పక్కన పెడితే ఎవరు అవుట్ అన్న దాని మీదనే పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. జూన్ నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉందని చెబుతున్నారు. దాంతో మోడీ మార్క్ పునర్ వ్యవస్థీకరణకు ఈ మీటింగ్ కీలకంగా మారిందని ప్రచారం కిఊడా సాగుతోంది.

## అగ్ని-1 క్షిపణి ప్రయోగం సక్సెస్.. రైలు నుంచీ ప్రయోగించే సామర్థ్యం సాధించిన భారత్

భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని-1'ను శుక్రవారం విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక బలగాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ఈ పరీక్షలో క్షిపణికి సంబంధించిన అన్ని కార్యాచరణ, సాంకేతిక పారామితులను విజయవంతంగా ధృవీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్ ఇటీవలే క్షిపణి ప్రయోగాల్లో సరికొత్త సామర్థ్యాన్ని సాధించింది. గతేడాది సెప్టెంబర్ 24న, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), ఎస్ఎఫ్‌సీ సంయుక్తంగా 'అగ్ని-ప్రైమ్' క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా ప్రయోగించాయి. దేశంలో ఈ తరహా ప్రయోగం జరగడం ఇదే ప్రథమం. ఈ అగ్ని-ప్రైమ్ క్షిపణి 2,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.రైల్ నెట్‌వర్క్‌పై దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి, శత్రువుల కంటపడకుండా చాలా తక్కువ సమయంలో ప్రయోగించే సౌలభ్యం ఈ రైల్ మొబైల్ లాంచర్ ప్రత్యేకత. ఈ విజయవంతమైన ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓ, ఎస్ఎఫ్‌సీ, సాయుధ బలగాలను ఆయన అభినందించారు. రైల్ నెట్‌వర్క్ నుంచి క్షిపణిని ప్రయోగించే వ్యవస్థను అభివృద్ధి చేసిన కొద్ది దేశాల సరసన భారత్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్ మొబైల్ అగ్ని-పి క్షిపణి సైన్యంలో సేవలందిస్తుండగా, ఈ కొత్త సామర్థ్యం దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.

# ఆది అండదండలతో పెరిగిన బాదంపప్పు నెట్వర్క్..?

"తాడేపల్లిగూడెంలో 'ఎల్లో యూట్యూబర్స్ మాఫియా' బీభత్సం..? జర్నలిజం ముసుగులో బ్లాక్‌మెయిలింగ్‌లు, సెటిల్మెంట్లు, గంజాయి మామూళ్లపై సంచలన ఆరోపణలు..!" "ఆది అండతో పెరిగిన 'బాదంపప్పు' నెట్వర్క్..? పోలీస్ స్టేషన్ నుంచే నడుస్తున్న మాఫియా దందాలపై బాధితుల గగ్గోలు..!"

ఎడిటర్, భీమవరం/తాడేపల్లిగూడెం, పెన్ పవర్ మే22:

- ప్రైవేట్ ఆసుపత్రులనే సెటిల్మెంట్ కేంద్రాలుగా మార్చేశారా..?
- వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలే టార్గెట్‌గా ఎల్లో యూట్యూబర్స్ ముఠా..?
- హనీట్రాప్‌లతో లక్షల వసూళ్లు చేస్తున్నది ఎవరు..?
- గంజాయి ముఠాలకు 'బాదంపప్పు' రక్షణ కవచమా..?
- పోలీస్ స్టేషన్ పేరుతో బాధితులపై ఒత్తిడి తెస్తున్నారా..?
- పెన్ పవర్ చేతికి చేరిన ఆడియోలు, వీడియోలు ఏం చెబుతున్నాయి..?
- ఎపిసోడ్-10లో బయటపడనున్న మరో రెండు "ఐడి పార్టీ" తిమింగలాలు ఎవరు..?




పశ్చిమ గోదావరి జిల్లాలో కీలక వాణిజ్య కేంద్రంగా గుర్తింపు పొందిన తాడేపల్లిగూడెం పట్టణంలో ఇటీవల కొంతకాలంగా "ఎల్లో యూట్యూబ్ జర్నలిజం" పేరుతో సాగుతున్న కార్యకలాపాలపై తీవ్ర చర్చ నెలకొంది. కొందరు వ్యక్తులు సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లను అడ్డంగా ఉపయోగించుకుని వ్యాపారులు, ఆస్పత్రుల యాజమాన్యాలు, సాధారణ ప్రజలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, సెటిల్మెంట్లు, బ్లాక్‌మెయిలింగ్‌లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రమాదాలు, ఆత్మహత్యాయత్నాలు, వివాదాస్పద ఘటనలు జరిగిన సమయంలో ఆస్పత్రుల వద్దకు చేరుకుని బాధిత కుటుంబాలపై ఒత్తిడి తెచ్చి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు బాధితుల నుంచి వ్యక్తమవుతున్నాయి. "మీడియాలో ప్రచారం చేస్తాం", "కేసును పెద్దది చేస్తాం" అంటూ భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

**"బాదంపప్పు" పేరుతో నడుస్తున్న ముఠా..?**

ఈ వ్యవహారాల వెనుక స్థానికంగా "బాదంపప్పు"గా పిలవబడుతున్న ఓ పోలీసు అధికారి ఉన్నాడనే ప్రచారం పట్టణంలో జోరుగా సాగుతోంది. కొందరు బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్న యువకులను కూడగట్టి యూట్యూబ్ ఛానళ్ల పేరిట ఒక వ్యవస్థీకృత వలయం నిర్మించి, వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలు, విద్య సంస్థలను, ఇతర వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకుని వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**హనీట్రాప్ ఆరోపణలు..?**

కొంతమంది వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలను లక్ష్యంగా చేసుకుని యువతులను ఎరగా.. ఉపయోగించి వీడియోలు, ఫోటోలు సేకరించి అనంతరం బాదం పప్పు అండ తో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారనే సంచలన ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. పరువు భయంతో చాలామంది బాధితులు బయటకు రావడం లేదని విశ్వాసనీయ సమాచారం.

**గంజాయి విక్రయాలకు రక్షణ కవచమా..?**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాలకు కొందరు ఎల్లో యూట్యూబ్ ముఠాలకు చెందిన వ్యక్తులు అండగా నిలుస్తూ... వారి ఆధ్వర్యంలో నెలవారీ మామూళ్లు వసూళ్లు చేసి బాదంపప్పుకు కొంత మొత్తం ముట్ట చెబుతారని..! ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**'పెన్ పవర్'కు పదుల సంఖ్యలో చేరుతున్న ఫిర్యాదులు**

ఈ వ్యవహారాలపై ఇప్పటికే పలువురు బాధితులు ఫోన్ ద్వారా, మరికొందరు ఆధారాలతో కలిపి తమ ఫిర్యాదులను 'పెన్ పవర్' దినపత్రిక కార్యాలయంకు కొరియర్ ద్వారా పంపించారు. ఆ ఫిర్యాదుల్లో ఎవరెవరు ఏం మాట్లాడారు.. వారి ఆడియోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలతో త్వరలోనే పోలీసు ఉన్నతాధికారులను కలిసి పెన్ పవర్ న్యాయ పోరాటం కు బాధితులతో కలిసి సిద్ధమవుతోంది... అలాగే లోకయుక్త లో కూడా ఈ కేసు వేయడానికి అన్ని విధాలుగా లీగల్ పాయింట్స్ ను లేదులే అడ్వైజర్స్ ద్వారా తయారుచేస్తుంది.. తప్పు చేసిన వాడు ఎవడైనా... చివరికి అది పోలీస్ అధికారైనా...? చట్టం ముందు దోషిగా నిలబెడుతుంది " పెన్ పవర్" ప్రశ్నించడం మన హక్కు..

**బాదంపప్పు బలితెగింపు:**

రక్షక బట నిలయాన్ని ఒక మాఫియా డెన్ గా మార్చిన ఉద్దండుడిగా ఆ స్టేషన్ చరిత్రలో లిఖించవచ్చని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు..!

ఒక పోలీస్ స్టేషనే తన అక్రమ సంపాదనకి అడ్డాగా మార్చి బాధితులకే.. చుక్కలు చూపించి, తప్పు చేసిన వాళ్ళు బయట తిరిగేలా వారికే భరోసా ఇస్తూ.. తమకు అన్యాయం చేస్తున్నారని..? బాధితులు వాపోతున్నారు..!

ఇటువంటి పోలీసుల చర్యలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..?

ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యూ ట్యూబ్ జర్నలిజం పేరుతో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా..? బాధితులకు న్యాయం జరుగుతుందా..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెం ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

**ఎపిసోడ్ - 10లో**

**ఆ స్టేషన్ లో అన్నిటికీ మూలం "ఆది" ఏనా**

**ఆది- అంతం అంతా తానై నడిపిస్తున్నరా..?**

**ఆది అంతరంగికులు ఎవరు..?**

**"బాదంపప్పు" మీ బాస్ ఏమంటున్నారు..?**

**టౌన్ పోలీస్ స్టేషన్ లో మరో రెండు ఐడి పార్టీ తిమింగలాలు రేపటి ఎపిసోడ్ - 10 లో...**

## వచ్చే నెలలో చంద్రబాబు, లోకేష్ సింగపూర్ పర్యటన

పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న నేతలు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వచ్చే నెలలో సింగపూర్‌లో పర్యటించనున్నారు. సింగపూర్ ప్రభుత్వం ఆహ్వానం మేరకు జూన్ 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పర్యటన జరగనుంది.సింగపూర్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో చంద్రబాబు, లోకేష్ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించనున్నారు. ఇందులో భాగంగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలతో వారు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించనున్నారు.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి, మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొందరు సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ఏపీలో మండుతున్న ఎండలు, ఉక్కపోతతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ వేడిమికి అనేక ప్రాంతాలు అగ్నిగుండంలా మారాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో వడదెబ్బ కారణంగా నిన్న 22 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న పల్నాడు జిల్లాలో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటినట్లు వాతావరణ శాఖ తెలిపింది. పిడుగురాళ్ల వంటి చోట ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదయింది. బాపట్ల జిల్లా వేటపాలెం, ప్రకాశం జిల్లా అద్దంకి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలు నమోదయ్యాయి. ఏపీలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా, 150 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తెలంగాణలో రోహిణికార్తె కంటే ముందే ఎండలు మండిపోతున్నాయి. ఈరోజు ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హన్మకొండ, రామగుండం,

భద్రాచం తదితర ప్రాంతాల్లో 44 డిగ్రీలస ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. హైదరాబాద్ నగర ప్రజలు వడగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్ నగరంలో 42 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదైంది.

## ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదా... బ్యాంకింగ్ సేవలు యథాతథం!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) ఉద్యోగులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె వాయిదా పడింది. మే 25, 26 తేదీల్లో జరగాల్సిన ఈ సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించింది. బ్యాంకు యాజమాన్యంతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఎస్బీఐ బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టమైంది.

ఈ నేపథ్యంలో, తమ కస్టమర్ల కోసం ఎస్బీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రతిపాదిత సమ్మె వాయిదా పడినందున, మే 25, 26 తేదీల్లో మా అన్ని బ్రాంచీలు యథావిధిగా పనిచేస్తాయి. అన్ని రకాల సాధారణ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి" అని బ్యాంకు తన ప్రకటనలో పేర్కొంది.సిబ్బంది కొరత, శాశ్వత ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ చేయడం,

పెన్షన్ సంబంధిత సమస్యలు, వేతనాల్లో వ్యత్యాసాలు వంటి పలు కీలక అంశాలపై ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. తమ 16 డిమాండ్ల చార్టర్‌ను పరిష్కరించాలని కోరాయి. మెసెంజర్లు, ఆర్మ్‌డ్ గార్డుల నియామకం, ఖాళీ పోస్టుల భర్తీ, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (చ్చీూ)లో మార్పులు వంటివి వీటిలో ప్రధానమైనవి.

సమ్మెకు ముందు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఫెడరేషన్ భావించినప్పటికీ, యాజమాన్యంతో చర్చలు ఫలించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఎస్బీఐ ఖాతాదారులు ఊరట చెందారు.

## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

## ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

ఎవరెస్ట్ శిఖరంపై విషాదం చోటు చేసుకుంది. శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన తర్వాత, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వైపు తిరిగి వస్తుండగా ఇద్దరు భారతీయ పర్వతారోహకులు మరణించారు. పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఫీల్డ్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఖిమ్‌లాల్ గౌతమ్ మాట్లాడుతూ, ఎవరెస్ట్ అధిరోహణకు అనుమతులు ఉన్న 'పయనీర్ అడ్వెంచర్స్'కు చెందిన ఇద్దరు పర్వతారోహకులు బేస్‌కు తిరిగి వస్తుండగా కుప్పకూలిపోయారని చెప్పారు.మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. వారు కిందకు దిగుతున్న సమయంలో తీవ్రంగా అలసిపోయారని, రక్షించేందుకు గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు.పర్వతం దిగుతున్న సమయంలో సందీప్ ఆరే అనే వ్యక్తి మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందం పర్వత శిఖరాన్ని చేరుకుని తిరిగి వస్తుండగా అరుణ్ కుమార్ తివారీ అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

## అపరిచితులను గ్రామాల్లోకి రానివ్వొద్దు : ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 22:**మైదాన ప్రాంతాల నుంచి వచ్చే అపరిచిత వ్యక్తులను గిరిజన గ్రామాల్లోకి అనుమతించవద్దని గూడెం కొత్తవీధి మండల ఎంపీపీ బోయిన కుమారి సూచించారు. మండలంలోని మొండిగడ్డ గ్రామంలో శుక్రవారం గిరిజనులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యక్తులు గ్రామాల్లోకి చొరబడి మోసాలకు పాల్పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మాయమాటలు చెప్పి గిరిజనులను తప్పుదోవ పట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కడప జిల్లాకు చెందిన అభినయ దర్శన్ అనే వ్యక్తి మొండిగడ్డ పంచాయతీలో తిరుగుతూ గిరిజనులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తన స్వలాభం కోసం గిరిజన ప్రాంతానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా దాడి డ్రామా ఆడిన ఘటనను పోలీసులు బట్టబయలు చేశారని తెలిపారు. ఈ వ్యవహారంలో అభినయ దర్శన్ వెనుక ఉన్న అసలు సూత్రధారులను పోలీసులు బయటపెట్టాలని, కుట్రకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి రావడం వల్ల అమాయక గిరిజనులు వారికి ఆశ్రయం ఇస్తున్నారని, అయితే ఆ ఆదరణను దుర్వినియోగం చేయడం బాధాకరమన్నారు. గిరిజనులు అప్రమత్తంగా ఉండి బయట వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## హోంగార్డుల సంక్షేమానికి విశాఖ పోలీసుల కొత్త అడుగు

### 975 మంది హోంగార్డులకు రూ.33 లక్షల ఆరోగ్య భీమా పథకం ప్రారంభించిన హోంమంత్రి అనిత




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 22 :** హోంగార్డుల సంక్షేమానికి విశాఖ పోలీస్ కమిష నరేట్ కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య భీమా పథకాన్ని విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్ర హోంమంత్రి శుక్రవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో 975 మంది హోంగార్డులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా బాండ్లను హోంమంత్రి అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రతి హోంగార్డ్ కుటుంబానికి ఏడాదికి రూ.33 లక్షల వరకు ఆరోగ్య భద్రత కల్పించనున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఈ భీమా వర్తించేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అదే కార్యక్రమంలో విశాఖ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన రెండు కొత్త పోలీస్ వాహనాలను హోంమంత్రి ప్రారం భించారు. కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ తో పాటు పలువురు పోలీస్ అధికా రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడు తూ, పోలీసుల సంక్షేమం కోసం పనిచేయడంలో ప్రత్యేకమైన తృప్తి ఉంటుందని పేర్కొన్నారు. పోలీసులు 24 గంటలూ ప్రజా సేవలో నిమగ్న మై ఉంటారని, పోలీస్ శాఖలో ఉన్నతాధికా రుల నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు అంద రికీ భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. హోంగార్డులకు ఆరోగ్య భీమా పథకాన్ని తీసుకువచ్చిన విశాఖ సీపీని ఆమె అభినందించారు. ఈ పథకం హోంగార్డుల కుటుంబాల్లో ఆర్థిక భద్రతతో పాటు ధైర్యాన్ని నింపుతుందని తెలిపారు. ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందని హోంమంత్రి సూచించారు.

## చీపురుపల్లిలో క్యాడర్ మీటింగ్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి పెన్ పవర్ మే 22:**పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ మంత్రివర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. ఈరోజు చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన క్యాడర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని, వారందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి.

- జిల్లా అధికారులందరూ పిజిఆర్ ఎస్ కు (గ్రీవెన్స్ ) శాఖల సమగ్ర సమాచారంతో హాజరు కావాలి.
- పిజిఆర్ఎస్ కు 104 అర్జీలు.
- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

**పాడేరు, పెన్ పవర్,మే 22 :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్ ) కు 104 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ , పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, ఇంచార్జ్ డిఆర్వో ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావులతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్జితాలు సద్వినియోగం చేసుకోవాలని అర్జీదారులకు తెలిపారు.

జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అధికారి మాత్రమే ఉండాలి, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి ఉండాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రతిరోజు ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లా స్థాయిలో ఎక్కువ మంది ప్రజా ఫిర్యాదులు చేసేందుకు రారని, అలాగే ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ప్రతి ఒక్కరికి జిల్లా అధికారుల వివరాలు తెలిసి ఉండాలని, మండల తాసిల్దార్, ఎంపీడీవో, మండలనికి సంబంధించిన అధికారుల వివరాలు తెలుసుకొని ఉండాలన్నారు.

గ్రీవెన్స్ లో ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు.

అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు ఖచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు.

ఈ రోజు స్వీకరించిన ఫిర్యాదులు రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ కి సంబందించిన త్రాగునీరు, రెవిన్యూ, విద్యుత్ , పౌర సరఫరాలు , ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, పిఆర్ ఇంజనీరింగ్,ఎస్ ఏం ఐ, ఆర్ఓఎఫ్ఆర్,పెన్షన్, రోడ్లు భవనాలు , వైద్య శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి.

హుకుంపేట, అరకు, అనంతగిరి జి.మాడుగుల,చింతపల్లి, కొయ్యూరు, జి కె వీధి, అనంతగిరి మండలాల లోని వివిధ గ్రామాలలో రహదారులు , త్రాగునీరు , విద్యుత్ సౌకర్యం కల్పించాలని అర్జీదారులు అర్జీలు సమర్పించారు. కార్యక్రమం మధ్యలో అర్జీదారుల కోసం ఉచిత భోజనం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం తిరిగి యదావిధిగా బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, ఐచర్య పరిపాలనాధికారి హేమలత, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పలు మండలల తాహాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## హోం మంత్రి సొంత నియోజకవర్గంలో దళిత బాలికపై దారుణం

### ప్రభుత్వంపై వరుదు కళ్యాణి తీవ్ర విమర్శలు

**విశాఖ దక్షిణం పెన్ పవర్, మే 22 :** హోం మంత్రి వంగలపూడి అనిత సొంత నియో జకవర్గమైన పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోందని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశా రు. మహిళలు, బాలికల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె మండిపడ్డారు. విశాఖపట్నంలోని మద్దిపాలెం లోని వైఎస్సార్‌సీపీ సిటీ కార్యాలయంలో శుక్ర వారం మీడియాతో మాట్లాడిన వరుదు కళ్యాణి. పాయకరావుపేటలో జరిగిన ఘటన అత్యంత అమానుషమని పేర్కొన్నారు. బాధిత బాలికను కాళ్లు, చేతులు కట్టేసి తీవ్రంగా హింసించారని, ఈ విషయం బయట చెబితే చంపేస్తామని బెది రించినట్లు పోలీసుల ఫిర్యాదులోనే స్పష్టంగా ఉందన్నారు. ఇంత దారుణ ఘటన జరిగినప్ప టికీ హోం మంత్రి స్పందించకపోవడం బాధాక రమని ఆమె విమర్శించారు. “మ్యూజికల్ నైట్స్, కబడ్డీ, వాలీబాల్ కార్యక్రమాలకు సమయం కేటాయించే హోం మంత్రి. తన సొంత నియోజక వర్గంలో బాధిత బాలికను పరామర్శించేందుకు మాత్రం సమయం దొరకలేదా?” అంటూ ప్రశ్నిం చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరిగిపోయాయ ని, ఇంట్లో ఉన్నా, పాఠశాలకు వెళ్లినా మహిళల కు భద్రత లేకుండా పోయిందని వరుదు కళ్యాణి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫెయిల్యూర్ సీఎంగా, హోం మంత్రి అనిత అసమర్థ హోం మంత్రిగా మిగిలిపోయార ని విమర్శించారు. ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలోనే 21 జిల్లాల్లో మహిళలపై నేరా లు పెరిగినట్లు ప్రభుత్వ సొంత సర్వేలో బయట పడిందని పేర్కొంటూ, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందన్నారు. గంజాయి నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని, విశా ఖ, విజయవాడ, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో జరిగిన ఘటనలు ఇందుకు ఉదాహరణలని తెలిపారు.



మహిళలపై జరుగుతున్న నేరాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఆరోపించిన ఆమె.. మద్యం, గంజాయి ప్రభావంతో మహిళల పై దారుణాలు పెరుగుతున్నాయని అన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో అమలైన దిశా యాప్, దిశా పోలీసులు, సచివాలయ వ్యవస్థ సమర్థంగా పనిచేసేవని, ఇప్పుడు అవన్నీ బలహీనపడటంతో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. పాయకరావుపేట ఘటనలో బాధిత కుటుం బానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాల ని, హోం మంత్రి స్వయంగా వెళ్లి కుటుంబాన్ని పరామర్శించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

# ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

- వడదెబ్బ నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 22:** ప్రస్తుతం పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి మండల ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన సూచనల మేరకు మధ్యాహ్న సమయంలో అవసరం లేకుండా బయట తిరగరాదని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ లేదా తడి గుడ్డ ఉపయోగించాలని, శరీరాన్ని పూర్తిగా కప్పేలా పలుచటి పత్తి దుస్తులు ధరించాలని సూచించారు. తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, దాహం వేయకపోయినా నీరు తాగుతూ ఉండాలని తెలిపారు. ఇంట్లో గాలి ఆడేలా కిటికీలు తెరిచి ఉంచాలని, పిల్లలను లేదా వృద్ధులను వాహనాల్లో ఒంటరిగా వదిలేయరాదని హెచ్చరించారు.వడదెబ్బ లక్షణాలుగా తలనొప్పి, తల తిరగడం, తీవ్ర జ్వరం, నీరసం, వాంతులు, చర్మం ఎండిపోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే నీడ ప్రదేశానికి తరలించి చల్లని నీరు ఇవ్వాలని, అవసరమైతే సమీప ఆస్పత్రికి తరలించాలని సూచించారు.అలాగే మద్యం, శీతల పానీయాలు అధికంగా తీసుకోవడం, ఎండలో అధిక శారీరక శ్రమ చేయడం ప్రమాదకరమని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

# వేరుశెనగ పంటలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన

- జీవ సంబంధ మందులతో తెగుళ్ల నివారణ సాధ్యం
- మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 22:**గూడెం కొత్తవీధి మండలంలోని మంగళపాలెం గ్రామంలో విలువ ఆధారిత క్లస్టర్స్ కార్యక్రమంలో భాగంగా వేరుశెనగ పంటకు విత్తన శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైకోడెర్మా విరిడే అనే జీవ సంబంధ పొడి మందుతో విత్తన శుద్ధి చేయించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ, ట్రైకోడెర్మా విరిడే వాడకం ద్వారా విత్తనం ద్వారా సంక్రమించే కొన్ని రకాల తెగుళ్లను ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని తెలిపారు. జీవ సంబంధ పద్ధతులను రైతులు అనుసరించడం ద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగుబడి కూడా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మహేశ్వరి, గిరిజన వికాస్ ప్రతినిధి పోతురాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా శ్రీరామమూర్తి



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నందిగాం మండలం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన శ్రీ రామమూర్తి నందిగాం సర్పంచ్ గా రెండుసార్లు, ఎంపీటీసీ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం నందిగాం ఎంపీపీగా బాధితులు నిర్వహిస్తున్నారు. టెక్కలి నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ అనుచరునిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గుర్తింపు తెచ్చుకున్నారు.. జిల్లా ఎంపీపీల సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా శ్రీరామమూర్తి కొనసాగుతున్నారు..

రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించేందుకు కృషిచేసిన వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ కి, మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ కి ,మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీరామమూర్తి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టిలో మాణిక్యం.. మత్స్యకార విద్యార్థికి బైపల్లి సన్మానం



టెక్కలి, పెన్ పవర్ మే 22 : సంతబొమ్మాళి మండలం మేఘవారం పంచాయతీ మత్యకార గ్రామమైన చొక్కరవానిపేటకి చెందిన చొక్కర సాయి తేజ పదో తరగతిలో 581 /600 మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంగా రాణించాడు. చదువులో విశేష ప్రతిభ చూపిస్తున్న సాయి తేజకు శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బైపల్లి పరమేశ్వరరావు శుక్రవారం తన స్వగ్రామం సురాడవానిపేటలో ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ ఒక మారుమూల మత్స్యకార గ్రామంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఈ స్థాయిలో ప్రతిన కనబర్చిన విద్యార్ధి సాయితేజ నేటి విద్యార్ధులకు ఎంతో స్పూర్తి అని కొనియాడారు. సామాన్యుడి తల రాత మార్చే శక్తి ఒక చదువుకు మాత్రమే ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో తన బంగారు భవిష్యత్తుకు వేసే బాటలో అన్ని విధాలుగా తోడు ఉంటామని పరమేశ్వరరావు హామి ఇచ్చారు.

తల్లి తండ్రులు చొక్కర ప్రసాద్, కమల దంపతులకు ఆయన అభినందించారు. కాగా పరిస్థితులను అధిగమించి క్రమశిక్షణ, చదువులో తల్లి తండ్రుల పాత్రని గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువత బొడ్డు శంకర్, సూరడ రాజు, అడ్ల కృష్ణ, చొక్కర మురళీ, సూరడ నిరంజన్, చొక్కార రాయుడు లతో పాటు ఇరు గ్రామాల యువత పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కానీ అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిన గిరిజన ప్రాంతం..?





**నేటికీ తప్పని డోలి మోతలు.**

**హుకుంపేట పెన్ పవర్ మే 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గంలో నేటికీ
డోలి మోతలు తప్పడం లేదంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇదే ముమ్మాటికి నిజం అంటున్నారు గిరిజన ప్రాంత ప్రజలు. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తిగలవలస పంచాయితీకి చెందిన పనసబంధ,కిన్నెర్లోవ పివిటిజి గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనీ గ్రామస్తులతో కలిసి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఏ పీఓ ఆదిత్యవర్మ కు పిర్యాదు చేసినట్టు సంఘ నాయకులు టి క్రిష్ణరావు నాయకులు ఎస్ చంద్రుబాబు,కె,ఆసు గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పనసబంధ, కిన్నెర్లోవ పివిటిజి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,వివిధ రకాల రోగగ్రస్తులు వైద్య సేవలు పొందడానికి ఆసుపత్రికి వెళ్లడానికి అవస్తలు పడుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు తీసుకోవడానికి,అటవీ ఉత్పత్తులు మార్కెట్లకు తరలించడానికి నానాయతన పడుతున్నారన్నారు. పనసబంధ, కిన్నెర్లోవ గ్రామలలో పీఎం జన్మన్ గృహాలు 65-70 మంజూరైతే నిర్మాణ సామగ్రి తరలించలేక గృహనిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయిందని వారు తెలియజేశారు. కావున తక్షణమే రహదారి సౌకుమార్యం కల్పించి మెరుగైన అభివృద్ధికి కృషిచేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు ఆసు,చంద్రబాబు మేజిక్ బస్ ఎన్జీఓ ఈశ్వర్ మంగరాజు, బాబురావు నాగేశ్వరావు శ్రీను లింగన్న రాజమ్మా లక్కీ నయనతార గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోపాలపట్నం రైతు బజార్‌లో ఆకస్మిక తనిఖీలు



రైతులు, డ్వాక్రాలతో సమావేశమైన ప్రాంతీయ ఉప సంచాలకులు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 22 :** స్థానిక విశాఖ పశ్చిమ, గోపాలపట్నం రైతు బజార్‌లో ఈరోజు మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు జి. శ్రీనివాస్ కిరణ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతు బజార్‌లో నెలకొన్న సమస్యలు, వినియోగదారులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విక్రయాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. రైతు బజార్‌లో వినియోగదారులు మరియు వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు బజార్‌లో ప్రధానంగా పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన ఆయన, పార్కింగ్ నిర్వహణను సక్రమంగా చేపట్టాలని గుత్తేదారునికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాహనాలు అడ్డంకులు లేకుండా నిలిపే విధంగా పార్కింగ్‌ను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రైతుల స్టాల్స్ నిర్వహణ, ఆర్వో ప్లాంట్ పనితీరు, రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మరుగుదొడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్‌లను పరిశీలించారు. సౌకర్యాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతు బజార్‌లో ప్రధాన ధరల పట్టిక వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా పెయింటింగ్ చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరల వివరాలు పారదర్శకంగా ఉండడం వల్ల వినియోగదారులకు మేలు జరుగుతుందని తెలిపారు. చివరగా రైతు బజార్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతులు, డ్వాక్రా సభ్యులు, వినియోగదారులకు సూచించారు. రైతు బజార్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మండుతున్న ఎండలు.



**వేడెక్కిన అల్లూరి సీతారామరాజు జిల్లా.**

**కొయ్యూరులో 42.4శీ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు.**

**చింతపల్లి పెన్ పవర్ 22.** అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎండ తీవ్రత పెరిగి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటీవల వారం రోజుల క్రితం గాలి వాన కురవడంతో మన్యవాసులు కొంత ఉపశమనం పొందారు. గత ఐదు రోజుల నుండి ఎండ తీవ్రత విపరీతంగా పెరిగి ఉక్కపోతతో ప్రజలను అల్లాడిస్తూ జన జీవనాన్ని స్తంభింపజేసింది. దీంతో మండల వాసులు ఉదయం 10 గంటల సమయం లోపే అనుదిన కార్యక్రమాలను చూసుకుని ఇళ్ళకి పరిమితం అవుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జిల్లాలో కొయ్యూరు మండలంలో 42.4శీ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, అరకు వేలి లో 40.2, అనంతగిరి 37.2, హుకుంపేట 36.0, ముంచంగి పుట్టు పుట్టు 35.5, పెదబయలు 34.0, చింతపల్లి 33.0 గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ విభాగం అధిపతి ఏడిఆర్ ఆళ్ళ అప్పలస్వామి తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్టి అత్యవసర పరిస్థితులు ఉంటే తప్పితే బయట ఎవరు తిరగవద్దని, బయటకు వెళ్లినప్పుడు గొడుగు లేద టోపీ మరియు తేలికైన కాటన్ వస్త్రాలు ధరించాలని తెలిపారు. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల డిహైడ్రేషన్కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చు అన్నారు. ఇటీవల కాలంలో అల్లూరి ఏజెన్సీలో ఉదయం వేళలో మంచు, ఎండ తీవ్రత, అకాల వర్షాలతో భిన్న వాతావరణం ఉన్నప్పటికీ గత వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువ అయ్యింది. దీంతో ప్రజలు గృహాలకే పరిమితం అవుతున్నారు.

# ద్విచక్ర వాహనంతో చిన్నారిని గుద్ది ఆపై పరారీ.



**హుకుంపేట పెన్ పవర్ మే 22 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం
మతం దూరువీధీ శుక్రవారం ఉదయం దాదాపు 11:30 గంటల సమయంలో పెద్దబయలు నుండి పాడేరు వైపు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఏపీ 40 ఏబి 6485 అనే వాహనం నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడుపుతూ రోడ్డు పక్కన మతం దూరువిధి కి చెందిన పాంగి ప్రవీణ్ అనే చిన్నారిని వాహనంతో గుద్ది దాదాపు 20 మీటర్లు వాహనంతో ఈడ్చుకెళ్లి సంఘటన హుకుంపేట మండలంలో మతం రోడ్డుపై చోటుచేసుకుంది కాగా వాహనం నడుపుతున్నటువంటి వాహన చోదకుడు పరారీ అయ్యాడు. వెంటనే అక్కడే ఉన్న పాంగి గణేష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా గాయపడిన బాలుని ఆటోలో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమాచారం అందుకున్న హుకుంపేట పోలీస్ సిబ్బంది పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన బాలుడు తల్లిదండ్రులతో మాట్లాడి కేసు నమోదు చేశారు ప్రస్తుతం వాహనం నడిపే వ్యక్తి పరారీలో ఉన్నట్లు గాయపడిన బాలుడికి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించినట్లు వారు విలేకరులకు తెలిపారు వాహనం నెంబర్ ఆధారంగా వాహనం నడిపే పరాయిడైన వ్యక్తిని తొందరలోనే పట్టుకుంటామని సీఐ విజయ్ కుమార్ అన్నారు. సి ఏ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై కే దుర్గాప్రసాద్ మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదం ఏ విధంగా జరిగిందన్నది ప్రత్యక్ష సాక్షిని అడిగి తెలుసుకున్నారు వాహనం స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ యాక్సిడెంట్లు జరగకుండా తగు జాగ్రత్తలు గూర్చి దూరువీధి గ్రామ ప్రజలకు తెలియజేశారు గ్రామం రోడ్డుకి ఆనుకొని ఉండటంవల్ల వేసవి కాలంలో పిల్లలు రోడ్లకు వెళ్లిపోకుండా తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిఐ విజయ్ కుమార్ ఎస్సై దుర్గాప్రసాద్ స్టేషన్ రైటర్ సత్యనారాయణ కానిస్టేబుల్ బాలకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు గణపతి శర్మకు సన్మానం



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ పురోహితులు, ట్రస్టుబోర్డు సభ్యులు సుసరావు గణపతిశర్మకు అరుదైన గుర్తింపు వచ్చిందని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. సింహాచలం శ్రీవారాహలక్ష్మినరసింహాస్వామి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులుగా బాద్యతలు చేపట్టిన సుసరావు గణపతిశర్మకు శుక్రవారం కోటబొమ్మాళి లోని ఎన్టీఆర్ భవనంలో ఆయన దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అద్యక్షులు బోయిన రమేష్, ఏ.ఎం.సీ చైర్మన్ బగాది శేషు, దేశం మండలపార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, కోపరేటివ్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్, కొత్తమ్మతల్లి పాలక మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు తదితరులు గణపతిశర్మకు ఘనంగా సత్కరించారు.

# అలుపెరుగని పోరాట యోధుడు "బడుగు రామరాజ్యం"

**కించవాని పాలెం లో ఘనంగా రామరాజ్యం పదో వర్ధంతి**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 22:** గిరిజనుల ఆశాదీపం, అలుపెరగని పోరాట యోధుడు బడుగు రామరాజ్యం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ కొనియాడారు. శుక్రవారం కించవానిపాలెం రామరాజ్యం స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... గిరిజనుల కోసం ఎన్నో ఎనలేని సేవలు అందించారని, ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లూరి జిల్లాగా పేరు పెట్టాలని మొట్టమొదటిసారిగా ప్రపోజల్ పెట్టిన వ్యక్తిని, అలాంటి వ్యక్తి లేకపోవడం సిపిఐ పార్టీకి తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, చీడి పాలెం సర్పంచ్ సోమన్న దొర, సిపిఐ నేతలు ఉల్లి సూరిబాబు, మాదల సత్యనారాయణ, లవకుశ, నాగేంద్ర, బడుగు రామరాజ్యం కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఆంధ్ర కాశ్మీర్ లంబ సింగి లో శ్రీశ్రీశ్రీ రాకాశమ్మ తల్లి జాతర ఉత్సవాలు.

ఈ నెల 31 నుండి జూన్ రెండు వరకు నిర్వహణ.



**చింతపల్లి పెన్ పవర్ మే 22.** మండలంలోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం ఆంధ్ర కాశ్మీర్ గా పేరు గాంచిన లంబసింగిలో ఈ నెల 31 నుండి జూన్ 2 వరకు శ్రీశ్రీశ్రీ రాకాశమ్మ తల్లి జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఏటా నిర్వహించే ఈ జాతరకు ప్రత్యేకత ఉంది. రాకాసమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామంలో పంటల సమృద్ధి సౌభాగ్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు అర్చనలు సాంప్రదాయ కళా ప్రదర్శనలు ఘనంగా నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఏటా జాతర విజయవంతంగా జరుగుతుందని ఈ ఏడాది కూడా యావత్ భక్తజనం విచ్చేసి అమ్మవారి ఆశీర్వచనాలు పొందాలని కోరుకుంటున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు అన్న ప్రసాదం పార్కింగ్ వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే శిక్ష అర్హులు.. గరివిడి ఎస్ఐ లోకేష్...



**చీపురుపల్లి పెన్ పవర్ మే 22:** మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులే చట్టరీత్యా శిక్ష అర్హులు అవుతారని గరివిడి ఎస్ఐ లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను వారి తల్లిదండ్రులను గరివిడి పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ జరిపారు. చిన్న వయసులోనే వాహనాలను నడపడం వలన ప్రమాదాలకు గురై వారి ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని, ఇటువంటి విషయాల్లో మైనర్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొదటి తప్పుగా కౌన్సిలింగ్ జరిపిన అనంతరం వారిని పూచికత్తుల పైన విడుదల చేసి భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్త పడాలని మైనర్ లో తల్లిదండ్రులకు ఎస్ఐ లోకేష్ సూచించారు. జిల్లా ఎస్పీ దామోదర్ సూచనల మేరకు జరుపుతున్న పర్యవేక్షణలో మైనర్ల వాహనాలు నడపడం, గంజాయి ,అక్రమ మద్యం, మత్తు పానీయాలు వంటి అంశాల పైన పోలీసులనుగా పెంచామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితోపాటు ఎస్సై లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం.

**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** కోటబొమ్మాళి మండల కేంద్రం లోని ప్రకాష్ నగర్ కాలనీ కి చెందిన గొలివి సరస్వతి అనే వివాహిత ఈనెల 17వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె భర్త రాజేష్ శుక్రవారం కోటబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు ఏడాది క్రితం వివాహం జరిగిందని, అయితే ఇంతవరకు పిల్లలు కలగలేదన్నారు. ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి కనిపించడం లేదన్నారు. అప్పటి నుంచి అన్నిచోట్ల వెతికామని బంధువులు ఇళ్లకు వెళ్లి వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## రసాయనఎరువులవాడకంపైరైతులకు అవగాహన...!



**కొయ్యూరు, పెన్ పవర్ మే 22:** మండలంలోని నల్లగొండ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యం లో రైతులకు రసాయన ఎరువులు వాడకం నియంత్రణపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శివ రామ ప్రసాద్ మాట్లాడుతూ... రైతులు వచ్చే వానాకాలం కు రసాయన ఎరువులు కు బదులు పచ్చిరొట్ట ఎరువులు,జీవన ఎరువులు,సేంద్రియ ఎరువులు , పకృతి వ్యవసాయం పద్ధతుల ద్వారా అధిక లాభాలు పొందవచ్చని రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే సీడ్, పరికరాల సబ్సిడీ వివరాలు రైతులకు వివరించారు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అప్పారావు , యం పి ఈ ఓ – సత్తిబాబు, ఆత్మ ఏ టి యం మహేశ్వరి, రైతులు పాల్గొన్నారు

## గ్రామస్తుల చొరవతో కొయ్యూరులో "చలివేంద్రం "

**కొయ్యూరు, పెన్ పవర్ మే 22 :** ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యం లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కొయ్యురు గ్రామపంచాయతీ కొయ్యూరు గ్రామంలో మెయిన్ సెంటర్ బస్టాండ్ వద్ద జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మాకడ బాలరాజు,గ్రామ పెద్దలు బిజెపి నేత మేడిబొ యిన చక్ర రావు (చిన్న) పంచాయతీ అభివృద్ధి అధికారి కె.టి.నాయుడు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోరుకొండ సచివాలయంలో కిశోర వికాసం.



**చింతపల్లి పెన్ పవర్ మే 22.** మండలంలోని మారుమూల బలపం పంచాయితీ కోరుకొండ సచివాలయంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఎదుర్కొనే అవసరాలతో పాటు ఆర్థిక వనరులపై కూడా చక్కని అవగాహన కలిగి ఉండాలని తగు సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు. ఆర్థిక అక్షరాస్యత బాగున్నప్పుడే కుటుంబాలను మరియు వ్యక్తిగత జీవితాలలో ఆర్థిక స్వాలంబన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం. లక్ష్మి, ఏ ఎం సి ఏ. శ్రీనివాస్ నాయుడు, ఏఎన్ఎం జి. సోములమ్మ, హెచ్ వి .కె అమ్మాజీ, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు కిశోర బాలికలు 30 మంది వరకు పాల్గొన్నారు.

## బీడు భూముల్లోనూ భూసారం పెంచుదాం.



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** బీడు భూముల్లోనూ భూసారాన్ని పెంచుదామని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అన్నారు. కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు, కస్తూరిపాడు గ్రామాల్లో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటుచేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వివరించారు. రైతులు పొలాన్ని బీడుగా ఉంచకుండా నవధాన్యాలు వేసి నేలను పలు పంటలతో కప్పి ఉంచడం ద్వారా నేలలో భూసారం తిరుగుతుందని ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ పి. సింహాచలం తెలిపారు. దీంతో తరువాత వేసే ప్రధాన పంటకు కావలసిన స్థూల సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా అందుతాయి అన్నారు. తద్వారా పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. ధనలక్ష్మి వి. ఏ.ఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జల విహారి చాపరాయి గెడ్డలో మునిగి గిరిజనుడి మృతి

**డుంబ్రిగుడ పెన్ పవర్,మే 22:** పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారికి సమీపంలోని హనుమరాయి గెడ్డలో సరదగా స్నానానికి దిగి గిరిజనుడు గల్లంతైన సంఘటన బాధిత గిరిజనుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం పోతంగి పంచాయతీ ఆంత్రిగుడ గ్రామానికి చెందిన కొర్రా సాంబ్రు(42) అనే గిరిజనుడు స్థానిక మండల కేంద్రంలోని ఓ చికెన్ దుకాణంలో రోజు వారిగా కూలి పని చేస్తున్నారు. దుకాణంలో పని చేసిన ఆయన శుక్రవారం మధ్యాహ్నం స్వగ్రామానికి బయలు దేరారు. మార్గ మధ్యలోని చాపరాయి గెడ్డకు ఆనుకుని హనుమరాయిలో స్నానానికి దిగారని జలవిహారిలో పని చేస్తున్న సిబ్బంది గమనించారు. ఈలోపు వారించేలోపు ఆయన హఠత్తుగా జారీపడి గెడ్డలో మునిగి గల్లంత్తయ్యారని తెలిపారు జలవిహారి సిబ్బందితోపాటు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఈతగాళ్లతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. సంఘటన స్థలంలో బాధిత గిరిజనుడి కుటుంబీకులు మృతదేహాన్ని చూసి బోరుమన్నారు. బాధిత గిరిజనుడికి ఇద్దరు కుమార్తెలు కాగా, కుమారుడు, వికలాంగురాలైన భార్య ఉన్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.



## కిషోర బాలికలకు అవగాహన



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** కిషోర బాలికలకు శారీరక, ఆరోగ్య సమస్యలు, వారి రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలపై జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి. సీతారాములు అవగాహన కల్పించారు. కోటబొమ్మాళి మండలం శ్రీ జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జూన్ 12 వరకు ప్రతి మంగళ, శుక్రవారాలలో అంగన్వాడీ కేంద్రాలలో బాలికలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. విద్య ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్, ఆరోగ్య మేళ, అనీమియా పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కిషోర బాలికల్లో వచ్చే శారీరక మార్పు లకు అనుగుణంగా మానసిక సన్నద్ధం కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ –సూపర్ వైజరు వై. ఉషశ్రీ, మహిళా సంరక్షణ కార్యదర్శి రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు యం.లక్ష్మి, డి. కామేశ్వరి, కె. ఈశ్వరమ్మ, పి. సుకన్య, కె. సంధ్యారాణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి చేతుల మీదగా బహుమతి అందుకున్న చుక్క వలస వాసి..



**చీపురుపల్లి పెన్ పవర్ మే 22:** చీపురుపల్లి నియోజకవర్గంలోని చుక్క వలస గ్రామానికి చెందిన శనపతి గోపాలరావు నాగమణి దంపతుల పుత్రిక చాందిని. తల్లిదండ్రులు ఇద్దరు కుటుంబ పోషణ కోసం గుంటూరు నగరంలో మిర్చి యార్డులో కూలీలుగా పనిచేస్తున్నారు. తమ కుమార్తెను కూడా తమ వద్ద ఉంచుకొని గుంటూరు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. ఇటీవలే విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో గుంటూరు నగర పరిధిలో ప్రథమ స్థానం పొందినది. గుంటూరు ఎంపీ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారత ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా గుంటూరు టౌన్ ప్రథమ స్థానం పొందిన చాందిని అభినందిస్తూ చిరు కానుకను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి మరింత ముందుకు సాగాలని ఉపరాష్ట్రపతి ఆకాంక్షించి ఆమెకి తన యొక్క దీవెనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చాందిని తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పాల్గొన్నారు

## కొండ గోకిరి లో కిశోరి వికాసం



**కొయ్యురు, పెన్ పవర్ మే 22:** సమాజంలో పిల్లలు చదువుతోపాటు సమాజంలో పిల్లలు ఎదుర్కొనే సామూహిక అవసరాలు తదితర అంశాలపై విద్యార్థులకు పలు సూచనలు సూపర్వైజర్లు విజయలక్ష్మి సత్యవతి,శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమం ఐ సి డి యస్ ప్రాజెక్టు, కొయ్యూరు నడింపాలెం సెక్టార్ కొండగొకిరి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామం, పాఠశాల, సమాజం లో పిల్లలు ఎదుర్కొనే సాముహిక అవసరాలు , ఆర్థిక వనరులు సమకూర్చడం కోసం సలహాలు, సూచనలు అందించారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి , సత్యవతి, కనక మహాలక్ష్మి , యం యస్ కె , ఎ యన్ యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమంలో వినతి పత్రాలు



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** టెక్కలి మండలం మేఘవరం పంచాయతీ జీడిపేట గ్రామంలో శుక్రవారం ఆది కర్మ యోగి అభయాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఎంపీడీవో ఎం. రేణుక గిరిజనుల నుంచి సమస్యలు విని, వారి నుండివినతి పత్రాలు స్వీకరించారు. వాటిని ఐటిడి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ జిసిసి గిరిజన డిపో వర్షం కారణంగా పాడైందని మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే మినీ పీహెచ్సీ ఏర్పాటు చేయాలని ,అంగన్వాడి భవనాలు నిర్మాణం, రెవెన్యూ పరిధిలో బ్రిడ్జిలు నిర్మించి రోడ్లు వేయాలని ఎంపీడీవో కి తమ సమస్యలను వివరించారు. వఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు ఏళ్ల మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు జన్ని ధర్మారావు, మాజీ ఎంపీటీసీ సతివాడ లక్ష్మయ్య , జన్ని అప్పన్న, గ్రామస్తులు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భీమిలి నర్సీపట్నం రహదారి విస్తరణకు శ్రీకారం

- రూ.34 కోట్లతో 4 లేన్ల రోడ్డుగా అభివృద్ధి
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమిలి, పెన్ పవర్, మే 22 :** భీమిలి నియోజకవర్గంలో కీలకమైన భీమిలి నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణ పనులకు ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు శుక్రవారం శంకు స్థాపన చేశారు. కుమ్మరిపాలెం నుంచి వై జంక్షన్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర ప్రస్తుతం ఉన్న రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం రూ. 34 కోట్లు మంజూరు చేసింది.ఈ సందర్భం గా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి ప్రాంత అభివృద్ధికి ఈ రహదారి కీలక మని పేర్కొన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రహదారి విస్తరణ అత్యవసరమైందన్నారు. పనులను నిర్దేశించిన 18 నెలల గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులకు, కాంట్రాక్ట ర్లకు సూచించారు.రోడ్డు విస్తరణ పూర్తయితే భీమిలి--నర్సీపట్నం మార్గంలో ప్రయాణించే వేలాది వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారు తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రాంతీ య అభివృద్ధి, వాణిజ్య రవాణాకు కూడా ఈ ప్రాజెక్ట్ దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, కురుమిన రామస్వామి నాయుడు, గంటా నూకరాజు, గొల గాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పాసి త్రినాథ్, కె. రామానాయుడు, చురకల రమణ, జీరు సత్యం, దండి వెంకటేష్, కనకల అప్పల నాయుడు, బోయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన్ ప్లాన్ కోరిన పిఓ.

- హుకుంపేటలో అక్రమ దుకాణాలపై సర్వే ఎప్పుడు?



**హుకుంపేట పెన్ పవర్ మే 22 :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట ప్రధాన రహదారికి ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన వందలాది అక్రమ కట్టడాలు, బడా వ్యాపారుల భవనాలపై ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కన్నెర్ర జేశారు. రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ(ఆర్ అండ్ బీ) స్థలాల ఆక్రమణలపై దాఖలైన ఓ అర్జీపై గ్రీవెన్స్‌లో పీఓ తీవ్రంగా స్పందించారు. హుకుంపేట మండల కేంద్రంలో రహదారి స్థలాలను ఆక్రమించి కట్టిన కట్టడాలు అన్నింటిపై తక్షణమే సర్వే నిర్వహించి, సమగ్ర నివేదిక సమర్పించాలని హుకుంపేట తహశీల్దార్‌ను ఆదేశిస్తూ ఆకుపచ్చ సిరాతో(గ్రీన్ ఇంక్) కఠిన ఉత్తర్వులు జారీ చేశారు. ఒక నిరుపేద గిరిజన వితంతువు లకే.చిట్టమ్మ గతంలో పనులు ఆగిపోయిన తన పాత స్థలంలో చిన్న తాత్కాలిక రేకుల షెడ్డు వేసుకుంటుంటే. స్థానిక రెవెన్యూ అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శించి పనులు ఆపడంపై పీఓ దృష్టికి వెళ్ళింది. దీనిపై స్పందించిన పీఓ కేవలం ఒక పేద మహిళనే కాకుండా, రోడ్డు పక్కన ఉన్న మొత్తం అక్రమ కట్టడాలన్నింటిపై నివేదిక ఇవ్వాలని, వాటి తొలగింపునకు పూర్తి చర్యల ప్రణాళిక యాక్షన్ ప్లాన్ సమర్పించాలని తహశీల్దార్‌కు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దశాబ్దాలుగా చట్టాలను తుంగలో తొక్కి, ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న గిరిజనేతర బడా బాబులకు పీఓ ఈ ఆదేశాలు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఐటీడీఏ పీఓ ఆదేశాల నేపథ్యంలో హుకుంపేట రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో, గిరిజనేతరుల బడా కట్టడాలపై సర్వే ఎప్పుడు మొదలుపెడుతుందో వేచి చూడాలి.

# యాదవ కుటుంబానికి వాసుపల్లి ఆర్థిక చేయూత

- మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి
- రూ.10 వేల సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 22** :విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ప్రజల ఆప ద్బాంధవుడిగా పేరుగాంచిన మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గం లోని పేద కుటుంబాలకు సొంత నిధులతో సహాయం అందిస్తున్న ఆయన, తాజాగా 29వ వార్డుకు చెందిన యాదవ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.29వ వార్డు కు చెందిన జోగా రమణ సతీమణి మృతి చెం దిన విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్, స్థానిక వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల వాసు ద్వారా సమాచారం అందుకుని మృతురాలి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ స భ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాదవ వర్గంలో జోగా రమణ కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం ఉన్నాయని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజానికి సేవలందించిన ఆమె మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజే స్తూ కుటుంబానికి అండగా నిలిచారు. మృతు రాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఐ జనరల్ సెక్రటరీ ఆరుగుల రాజు, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ తమినేని శ్రీను, జిల్లా యూత్ సెక్రటరీ యలమం చిలి సంతోష్, సౌత్ బీసీ సెల్ అధ్యక్షుడు బొం డదా వెంకటరమణ, సౌత్ ఆర్టీఐ అధ్యక్షుడు కోరాడ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుల్లె ట్ రవి, పీతల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ- చెరువూరు ఘాటీలో ప్రమాదం.

**50 అడుగుల లోయలో నుండి కాలువలో పడిన జెసిబి.**




**చింతపల్లి పెన్ పవర్ మే 22.** మండలంలోని బలపం పంచాయితీ కోరుకొండ - చెరువూరు గ్రామాల మధ్య ఘాటీ మధ్యలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో సుమారు 50 అడుగుల లోతులో నుండి జెసిబి పడిపోయింది. ఈ సంఘటన కు సంబంధించి అందిన విశ్వాస నీయ సమాచారం ప్రకారం కోరుకొండ ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పైపులైను పనులు జరుగుతున్నాయి. గాజువాక నుండి వచ్చిన జెసిబిని ఆపరేటర్ డి మహేష్ కోరుకొండ చెరువూరు మధ్య ఘాటి రోడ్ లో తీసుకు వెళుతుండగా ఘాట్ రోడ్డులో లారీఎక్కలేక మార్గమధ్యంలో లారీ పైన ఉన్న జెసిబి సుమారు 50 అడుగుల లోతులో నుండి కాలువలో పడిపోయింది. ఈ సంఘటనలో ఆపరేటర్ రమేష్ కు తీవ్ర గయాలు కాగా కోరుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు విశాఖ తరలించినట్లు తెలిసింది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీదారులకు ఉచిత భోజన పంపిణీ.

**పాడేరు ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ?అర్జీదారులకు ఉచిత భోజన పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి,**




**పాడేరు, పెన్ పవర్,మే 22:**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పాడేరు, మరియు 'అన్న క్యాంటీన్' సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విశేషంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వారం జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)కు వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ సంయుక్తంగా ఉచిత భోజన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

సుదూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులు, పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడటం, ఆకలి తీర్చడం బాధ్యతగా భావించి, కొంతమంది బయట భోజనం చేయలేక ఆకలితో తిరిగి వెళ్లే వారికి ఇదొక మంచి అవకాశం అని, అలాగె పి జి ఆర్ ఎస్ లో వారి సమస్యలను చెప్పుకున్నందుకు వచ్చిన అర్జీదారుల ప్రతి ఒక్కరికి ఈ భోజన సదుపాయం అందించడం జరిగిందన్నారు.

?ఐటీడీఏ పాడేరు విభాగం మరియు అన్న క్యాంటీన్ నిర్వాహకుల సంయుక్తశీగా నిర్వహించే ఈ ఉచిత భోజనం కార్యక్రమం పిజిఆర్ఎస్ అర్జీదారు అందించడంఎస్త్రప్త జరుగుతుందన్నారు.

?ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులందరికీ ఉచితంగా భోజన సదుపాయం కల్పించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

?ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో పాల్గొని మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడం తమ బాధ్యతని, అందులో భాగంగానే ఈ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ సదుపాయాన్ని అర్జీదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

అనంతరం ఉచిత భోజనం చేస్తున్న ముంచింపు మండలానికి చెందిన భోజనం ఎలా ఉందని ఆరా తీశారు, అలాగే కొయ్యూరు మండలం, యూ సిడి పాలెం గ్రామం నుండి వచ్చునా బలరాముని కలెక్టర్ భోజనం సదుపాయం ఏలాగ ఉంది అని అడిగి తెలుసుకున్నారు.

?ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో హేమలత, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబి కే పరిమిల,అన్ని శాఖల జిల్లా అధికారులు , అన్న క్యాంటీన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతం యాదవ సామాజిక వర్గం సామాజిక సంక్షేమ భవనం కై వినతి



**గాజువాక :పెన్ పవర్,మే21:**పెదగంట్యాడ మండలంలో ఉన్న యాదవ గ్రామాలు అన్నీ కలిసి ఒక సంక్షేమ సంఘాన్ని ఏర్పాటుకోసం అఖిలపక్ష విస్తృతస్థాయి సమావేశం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మొల్లి పెంటిరాజు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం 75వ వార్డు మొల్లివానిపాలెం కమ్యూనిటీ హాల్ వద్ద జరిగినది.

ఈ కార్యక్రమంలో పెదగంట్యాడ మండల పరిధిలో గల ముఖ్య గ్రామాలైన మొల్లివానిపాలెం, సీతానగరం, ముసలినాయుడు పాలెం, అయ్యన్న పాలెం, కోనవాని పాలెం, వియ్యపువాని పాలెం, చిన పల్లిపాలెం, సిదేశ్వరం, చిన్న నడుపూరు, సీరవాని పాలెం, నమ్మిదొడ్డి, దేవాడ ఇతర గ్రామాలు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష రాజకీయ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అందరూ తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా పెదగంట్యాడ మండల యాదవ గ్రామాల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం చాలా మంచి శుభ పరిమాణం అని సభ్యులందరూ తెలియజేశారు. ఈ సంఘం ద్వారా సామాజిక వర్గంలో ఉన్న అసమానతలు తొలగించి, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉన్నత చదువులకు సహాయం చేయాలని, అలాగే యాదవ సామాజిక సమస్యలపై పోరాడాలని, సమస్యల సాధనకై గ్రామస్థాయిలో అవగాహన కల్పించి, యాదవ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుటకు, ఒక ప్రదేశం కావాలని దీనికి ముందుగా పెదగంట్యాడ యాదవ సామాజిక సంక్షేమ భవనం కోసం ప్రయత్నించాలని దానికోసం అందరం కలిసి ఐక్యంగా ఉండాలని, సంఘం సభ్యులు స్థానిక గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనువాసరావు ని త్వరలోనే కలిసి, పెదగంట్యాడ ప్రాంతంలో సుమారు 1000 గజాల స్థలం కేటాయించాలని, బిసి కార్పొరేషన్ నిధులతో సామాజిక భవన నిర్మాణానికిలి సహకరించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కోన చిన అప్పారావు జనసేన, నమ్మి అప్పారావు టిడిపి, ఉరుకుటి సింహాద్రి వైసిపి నమ్మి రమణ సిఐటియుసి, కిలాడ ముసలయ్య బిజెపి నమ్మి అప్పలనాయుడు కాంగ్రెస్, నమ్మి సింహాద్రి టియన్ టియుసి అల్లు నూకరాజు బిసీవై, మొల్లి రమణ బాబు, సిముసిరి శ్రీనుఎఐటియుసీ , వియ్యపు కొండబాబు, పంచదార్ల ఉగ్రం, నంబారు సింహాద్రి, కోన అప్పలరాజు, ఉరుకూటి అప్పలరాజు, దువ్వి శ్రీను, కురందాసు వంశీ, కోన రాజు, గ్రామ పెద్దలు మొల్లి వెంకటేష్, పంచదార్ల పెంటారావు, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, యలమంచిలి అప్పలనాయుడు, కోన అప్పలస్వామి, కోన రమణ, దేవర అప్పారావు, సాలీనా ఈశ్వరరావు, మొల్లి రమణ , ఊరుకూటి శ్రీను, నమ్మి మంగరాజు, వియ్యపు అప్పలనాయుడు, నమ్మి చంద్రరావు, సీర వెంకటేష్, మొల్లి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-516 పనులపై జేసీ సమీక్ష

- పెండింగ్ సివిల్ డిపాజిట్ కేసుల నివేదిక వెంటనే సమర్పించాలి : జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**జి.మాడుగుల పెన్ పవర్ మే (22)** పాడేరు నుంచి జి.మాడుగుల వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్-516) విస్తరణ పనులను జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ ఆదిత్య వర్మ, జాతీయ రహదారి అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా జి.మాడుగుల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు సమావేశమై పెండింగ్‌లో ఉన్న సివిల్ డిపాజిట్ కేసులపై చర్చించారు. కేసులకు సంబంధించిన పూర్తి నివేదికను వెంటనే సమర్పించాలని, వాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రహదారి విస్తరణ పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల ఆలస్యానికి గల కారణాలపై కూడా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.రాజ్‌కుమార్, నేషనల్ హైవే అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే - ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం: కిమిడి కళావెంకటరావు

**చీపురుపల్లిపెన్ పవర్ మే 22:**తెదేపా మాజీ మంత్రివర్యులు, స్థానిక చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు ఈరోజు తన కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' నిర్వహించారు. ఉదయం నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు మరియు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలను సమర్పించారు.

అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కళావెంకటరావు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కిస్తామని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పద్మనాభనగర్‌లో ఘనంగా టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం





**లబ్ధిదారులకు తాళాలు అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 22 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని పద్మనాభనగర్ టిడ్కో గృహ సముదాయం శుక్రవారం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కల సాకారమవడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. టిడ్కో గృహ సముదాయంలోని సి9, సి10 బ్లాకులను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను స్వయంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు, యువకులు, లబ్ధిదారులు హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. టిడ్కో కాలనీలో విద్యుత్ దీపాలు, బ్యానర్లు, పూలతో అలంకరణలు చేయడంతో మొత్తం ప్రాంతం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు భావోద్వేగంతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. తమ సొంతింటి కోసం ఆశగా ఎదురు చూసిన 122 మంది లబ్ధిదారులు ఇళ్లు చూడకుండానే మరణించడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. పద్మనాభనగర్ ప్రాంతంలోనే 22 మంది లబ్ధిదారులు ఇళ్లు అందకముందే కన్నుమూయడం హృదయ విదారకమన్నారు. "ప్రజలు నాపైనా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైనా నమ్మకం ఉంచి అప్పులు చేసి డీడీలు కట్టారు. కానీ గత ఐదేళ్లు ఇళ్లు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. వడ్డీల భారం, అద్దె ఇళ్ల కష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో పేదలు పడిన అవస్థలు చూసి నాకు ఎన్నో రాత్రులు నిద్ర పట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన పనులు త్వరలో పూర్తి 2017లోనే నాణ్యమైన ప్రమాణాలతో టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని గణబాబు తెలిపారు. స్టీల్ నిర్మాణాలు, కాంక్రీట్ పనులు, గ్రానైట్ కిచెన్లు, టైల్స్ వంటి సదుపాయాలతో పటిష్టంగా గృహాలను నిర్మించామని చెప్పారు.

అచ్చెన్నాయుడులోవ ప్రాంతంలోని మిగిలిన బ్లాకుల పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని, మరో రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ తమకు రాజకీయ క్రెడిట్ కంటే పేదలకు సకాలంలో ఇళ్లు అందించడం ముఖ్యమన్నారు. గత ప్రభుత్వం కేవలం రంగుల రాజకీయాల కోసం రూ.2వేలు కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిందని ఆరోపించారు. అదే నిధులను టిడ్కో ఇళ్ల పూర్తి పనులకు వినియోగించి ఉంటే లక్షలాది మంది పేదలు ఇప్పటికే సొంతింట్లో ఉండేవారని వ్యాఖ్యానించారు. 2019లో విశాఖ పశ్చిమ ప్రజలు అబద్ధపు హామీలను నమ్మకుండా టీడీపీ ఎమ్మెల్యేను గెలిపించి తమ రాజకీయ అవగాహనను నిరూపించారని కొనియాడారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి గణబాబు వంటి నాయకుడు ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమన్నారు. అందుకే ఈ ప్రాంతం "వెస్ట్ ఆల్వేస్ బెస్ట్"గా నిలుస్తోందని పేర్కొన్నారు. టిడ్కో గృహాల పనులను పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే గణబాబు ప్రతిరోజూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్వయంగా పర్యవేక్షించారని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఆయన చూపిన పట్టుదల అభినందనీయమన్నారు.

భారీగా హాజరైన ప్రజలు ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, టిడ్కో అధికారులు, జీవీఎంసీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇళ్ల తాళాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందంతో నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరిందని పలువురు భావోద్వేగానికి గురయ్యారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కూటమి ప్రభుత్వం ఘన కార్యాలను వివరించిన ప్రసాదుల...



**గాజువాక పెన్ పవర్,మే21**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇన్చార్జి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షన నియోజవర్గం అనుబంధ కమిటీ ప్రెసిడెంట్ ప్రధానకార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని,. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు.

విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ద్వారా వివిధ ప్రాజెక్టుల కింద 1500 కోట్ల రూపాయలు కేటాయించారని, ప్రతిరోజు 24 గంటలు ప్రజలకు మంచినీటిని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ 750 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నారని, జాతీయ నిధులు వరదలా విశాఖకు వస్తున్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర దినదిన అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనశీ చేశారు విధ్వంసం పాలనచేసి 30 సంవత్సరాలకు వెనక్కి నెట్టారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా విశాఖపట్నం దినదిన అభివృద్ధి చెందుతుంది, ఉత్తరాంధ్ర ప్రాంతానికి హైటెక్ హైటీ కంపెనీలు వస్తున్నాయి గూగుల్ డేటా సెంటర్ భోగాపర ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తి ,అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్, టిసిఎస్ కాగ్నిజెంట్ మరియు, 12 ఐటి కంపెనీలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో వచ్చి ఉన్నాయి శంకుస్థాపన జరిగాయి, మరియు గాజువాక ప్రాంతం యారాడ కొండమీద 450 ఎకరాలు ఉంది ఇక్కడ ఐటీ కంపెనీ నిర్మాణం చేయడం గురించి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఐటీ దిగ్గజాలతో సమావేశం నిర్వహించారు.

గాజువాక నియోజవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిరే శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకుడు చెరుకూరు నాగేశ్వరావు, బి, సి సెల్ ప్రధాన కార్యదర్శి, డి, వి, సత్యారావు ,గ్రీన్ ఫీల్డ్ అండ్ బ్యూటిషన్ డైరెక్టర్ ముల్లి పెంటిరాజు, తెలుగు యువత అధ్యక్షుడు గణపతి, మహిళ అధ్యక్షుడు గొల్లవిల్లి భవాని , వాణిజ్య విభాగం అధ్యక్షుడు మురళి, కోరుకొండ పద్మ , , మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రెహమాన్ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, 75 వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, శ్వేత, నియోజకవర్గం టిడిపి అనుబంధ కమిటీ అధ్యక్షులు గాజువాక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే - ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం: కిమిడి కళావెంకటరావు

**చీపురుపల్లిపెన్ పవర్ మే 22:**తెదేపా మాజీ మంత్రివర్యులు, స్థానిక చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు ఈరోజు తన కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' నిర్వహించారు. ఉదయం నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు మరియు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలను సమర్పించారు.

అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కళావెంకటరావు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధిని తిరిగి



పట్టాలెక్కిస్తామని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు మోక్షమెప్పుడు

**వై ఎస్ ఆర్ సీ పి నాయకుడు నాయుడు డిమాండ్**

**డుంబ్రిగుడ, పెన్ పవర్ మే 22:** డుంబ్రిగుడ మండలంలో ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ (దీూచీూ) సెల్ టవర్లకు తక్షణమే నెట్‌వర్క్ సేవలను ప్రారంభించాలని వైఎస్ఆర్‌సీపీ మండల నాయకులు వంతాల గురు నాయుడు డిమాండ్ చేశారు. టవర్లు నిర్మించి ఏడాది గడుస్తున్నా సేవలు ప్రారంభించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొవ్వ పంచాయితీ పరిధిలోని కమలబంధ, కరకవలస, చమండపాడు, కిరిడివలస, గసబ పంచాయితీలోని మొర్రిగుడ, నువ్వగుడ, గొందివలస, అలాగే సాగర పంచాయితీ టిక్కిలిబెడ్డ, వసబంధ తదితర గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేసి సంవత్సరం దాటినా ఇప్పటికీ సిగ్నల్స్ రాలేదన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు స్వయంగా బిఎస్ఎన్ఎల్ అధికారులకు పలుమార్లు లేఖలు రాసినా యంత్రాంగంలో చలనం లేదని విమర్శించారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆన్‌లైన్ క్లాసులు, నెట్‌వర్క్ అవసరాల కోసం అక్కడ టవర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ లేఖ ద్వారా కోరినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు.

నెట్‌వర్క్ లేకపోవడం వల్ల మారుమూల గిరిజన ప్రజలు అత్యవసర సమాచారం, విద్య, వైద్యం, ఆన్‌లైన్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గురు నాయుడు పేర్కొన్నారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన టవర్లు కేవలం 'అలంకారప్రాయంగా'



మారడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన నెట్‌వర్క్ సేవలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆపదలో అండగా సీఎం సహాయ నిధి

- విశాఖ పశ్చిమలో రూ.3.61 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఎంపీ, ప్రభుత్వ విప్‌లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 22 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసాగా నిలుస్తోందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం. శ్రీ భరత్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మరియు ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఈరోజు సంయుక్తంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే గణబాబు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తీవ్ర అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పలువురు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తం ఆరుగురు లబ్ధిదారులకు రూ.3.61 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సహాయం అందడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి ఎల్లపువానిపాలెంకు చెందిన గాంధీమేని అప్పారావుకు రూ.54వేల 838లు,

గోపాలపట్నానికి చెందిన వడ్డాది అప్పలకొండమ్మకు రూ.81వేలు, వెంకటాపురానికి చెందిన బాసా జయచంద్ర రెడ్డికి రూ.30వేల,403లు, మరణించిన ఎన్. చంద్రరావు కుటుంబ సభ్యురాలు ఎన్. మాణికమ్మకు రూ.86వేల,705లు,

కొత్తపాలెంకు చెందిన వంకాల సింహాచలానికి రూ.15వేల 084లు, గోపాలపట్నానికి చెందిన వాసుపల్లి ఎల్లయ్యకు రూ.92వేల,968లు ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేగంగా సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా మారిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సహాయ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటారని తెలిపారు. తమకు అత్యవసర సమయంలో పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కోనసీమలో ఆర్.బి.ఎస్.కె అమలుకు కేంద్ర బృందం ప్రశంసలు

**ర్యాలి పీహెచ్‌సీలో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి**

**ఆశ నుంచి మొబైల్ హెల్త్ టీమ్ వరకు సమన్వయంపై అభినందనలు**

ఆత్రేయపురం పెన్ పవర్ మే 22:డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) అమలు తీరు కేంద్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'మల్టీ సెంట్రిక్ స్టడీ'లో భాగంగా పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, విశాఖపట్నం ప్రతినిధి డాక్టర్ రమణ యడ్ల శుక్రవారం ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో కార్యక్రమ అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే స్క్రీనింగ్ విధానం, పిల్లల ఆరోగ్య తనిఖీలు, రిఫరల్ వ్యవస్థ, ఫాలోఅప్ చర్యలు, గ్రామస్థాయిలో ఆరోగ్య సిబ్బంది సమన్వయంపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల రికార్డులు, స్క్రీనింగ్ వివరాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ర్యాలి పీహెచ్‌సీ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో 0–6 సంవత్సరాల పిల్లలకు నిర్వహిస్తున్న గ్రోత్ మానిటరింగ్, పోషకాహార లోపాల గుర్తింపు, హైరిస్క్ కేసుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం కింద ఇంటింటికీ వెళ్లి పిల్లల ఆరోగ్య పరిస్థితులను అంచనా వేయడం, 4డి ఎస్ గుర్తింపు, అవసరమైన కేసులను డిఇఐసి మేనేజర్కు రిఫర్ చేయడం వంటి అంశాలపై వైద్య సిబ్బందితో చర్చించారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సేవల చేరువలో ఈ విధానం కీలకమని అభిప్రాయపడ్డారు.

అలాగే బి ఆర్ బి ఎస్ కె మొబైల్ హెల్త్ టీమ్ వినియోగిస్తున్న 104 వాహనాన్ని తనిఖీ చేసి పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్, స్పాట్ మేనేజ్‌మెంట్, రిఫరల్ లింకేజీలపై వివరాలు సేకరించారు. వాహన లాగ్‌బుక్, కేసు షీట్లు పరిశీలించి సేవల నిర్వహణ తీరును సమీక్షించారు.పీహెచ్‌సీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రమణ యడ్ల చిన్నారుల ఆరోగ్య రికార్డులు, అంగన్వాడీ వర్కర్లు గుర్తించిన హైరిస్క్ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రామస్థాయిలో ఆశ, ఏఎన్ఎం, ఏ డబ్ల్యు డబ్ల్యు సి హెచ్ ఓలు, మొబైల్ హెల్త్ టీమ్ మధ్య ఉన్న సమన్వయం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా ఉందని అభినందించారు.ఈ క్షేత్రస్థాయి మూల్యాంకన ప్రక్రియతో కోనసీమ జిల్లాలో కేంద్ర బృందం పరిశీలన పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కెడ ఎన్ సి డిజిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత, పీహెచ్‌సీ వైద్యాధికారి, డిఇఐసిమేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లకు చేరిన టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా పేపర్లు

**జిల్లాలో 6 కేంద్రాల్లో ఈ నెల 25 నుంచి పరీక్షలు ప్రారంభం**



**గంగవరం, పెన్ పవర్, మే 22:**పోలవరం జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో భాగంగా రంపచోడవరం స్ట్రాంగ్ రూం నుంచి రంపచోడవరం, అడ్డతీగల, కూనవరం, చింతూరు పోలీస్ స్టేషన్లకు ప్రశ్నపత్రాలను భద్రతా నిబంధనల మధ్య శుక్రవారం తరలించినట్లు ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరావు తెలిపారు.జిల్లాలో అడ్డతీగల, చింతూరు, రంపచోడవరం, నరసింహాపురం, కూనవరం ప్రాంతాల్లో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు.ఈ నెల 25వ తేదీ నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమై వచ్చే నెల 4వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జిలాని తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా విద్యాశాఖ అధికారిగా జి. శ్రీరామ్ మూర్తి బాధ్యతల స్వీకారం

**విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుపై ప్రత్యేక దృష్టి**





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 22:** పోలవరం (రంపచోడవరం) జిల్లా విద్యాశాఖ అధికారిగా జి. శ్రీరామ్ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రంపచోడవరం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏజెన్సీ విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన శ్రీరామ్ మూర్తి విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బందితో సమావేశమైన ఆయన పరిపాలన, విద్యా కార్యక్రమాల అమలు, విద్యార్థుల హాజరు శాతం, బోధన నాణ్యత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ విద్యాశాఖ అధికారి వై. మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ శ్రీనివాసరావు, మారేడుమిల్లి మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు, ఏఎంఓ ఈశ్వర్‌రావు, సీఎంఓ చిన్ని బాబు దొర, ఏపీఓ బొజ్జయ్య, సీఆర్పీలు, కార్యాలయ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి నాటు సారా పై ఉక్కు పాదం అడ్డతీగల సీఐ ఎం.గజేంద్ర కుమార్...



**అడ్డతీగల ,పెన్ పవర్, మే 22;** అడ్డతీగల సిఐగా బాధ్యతలు చేపట్టిన ఎం. గజేంద్ర కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ గంజాయి సారాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ,కఠిన చర్యలు తప్పవు అని సిఐ హెచ్చరించారు. అడ్డతీగల పరిధిలో యువత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అతివేగముగా వాహనాలు నడుపుతున్నారని తన దృష్టికి వచ్చినట్లు సిఐ తెలిపారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ,లైసెన్సు, సి బుక్ లేని వాహనాలను తక్షణమే అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ విపరీతంగా పెరగడంతో ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే తక్షణమే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చి వారిపేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ గజేంద్ర విజ్ఞప్తి చేశారు.

# కోలమూరు పంచాయతీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల



- **రూ.1.35 కోట్లతో మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభం**
- **67.54 లక్షలతో స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవ కేంద్రం ప్రారంభం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మే 22:**ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆన్నారు. కోలమూరు పంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ నిధులు 1.35 కోట్ల రూపాయలతో జంగాల కాలనీ, రాజరాజేశ్వరి నగర్, బూసమ్మ కాలనీ లో నూతనంగా నిర్మించిన మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభించారు. చెంచు కాలనీ నందు 67.54 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం, రూ .46 లక్షలతో మంచినీటి సంపు, మోటర్, పైపులైనుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ తెదేపా అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కోలమూరు పంచాయతీ లో మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం జల జీవన మిషన్ నిధులతో మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభించామన్నారు.రాబోయే కాలంలో శుద్ధి చేసిన గోదావరి నీటిని పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా అందిస్థామన్నారు. కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకల ప్రాంతాలలో 12 కోట్లతో పనులు చేస్తామని, 2 కోట్లతో జంగాల కాలనీలో మెయిన్ డ్రైనేజీ నిర్మాణం, మరో 2 కోట్ల రూపాయలతో రాజేశ్వరి నగర్ లో మెయిన్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయన్నారు. . 67.54 లక్షలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ భవనం, రైతు సేవా కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని,చెంచు కాలనీ లో మంచినీటి సమస్య లేకుండా శంకుస్థాపన చేసిన సంపును రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ, సొసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీను, ఉండవల్లి బంగార్రాజు, తాడేపల్లి నాగరాజు, దండమూడి తేజ, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో అమ్మిరాజు, పి.ఆర్ ఏ ఈ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గోక శ్రీను, శ్రీహరి, ఉడుముడి సుధీర్, వేమగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం..



**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**

**కోరుకొండ, పెన్ పవర్, మే 22:**రాజానగరం నియోజవర్గం కోరుకొండ మండలం కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది తో వేసవి కాలంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

విపరీతమైన ఎండ తీవ్రత దృష్ట్యా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయన తెలిపారు. తీవ్ర వేడిమి వల్ల దెబ్బ తింటున్న ట్రాన్స్ ఫార్మర్లను ఆలస్యం లేకుండా మరమ్మతులు చేపట్టాలని అన్నారు.

ఫీల్డ్ సిబ్బంది కొరత ఉంటే ఎనర్జీ అసిస్టెంట్ల సహకారం తీసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వం కన్నా మెరుగైన విద్యుత్ సరఫరా సాధనకు అధికారులు కృషి చేశారని, అయితే వేసవి కాలంలో మాత్రం అధికారులు ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు.పెండింగ్ లో ఉన్న అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్లు మరియు డొమెస్టిక్ విద్యుత్ కనెక్షన్లు సత్వరమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం ఎంపీడీవో బి అశోక్ కుమార్,విద్యుత్ శాఖ అధికారులు,అడపా శ్రీనివాస్,అడ్డాల శ్రీనివాస్,ముక్కా రాంబాబు, వేగిశెట్టి రాజు, బదిరెడ్డి దొర, కర్రీ గణేష్, మట్టా నాగేశ్వరరావు,జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో సూడి ఆవు గిత్త మృతి



**సీతానగరం, పెన్ పవర్, మే :22:**విద్యుత్ షాక్‌తోసూడి ఆవు గిత్త మృతి చెందింది. మండలంలోని సింగవరం పంచాయతీ పరిధిలోని సింగవరం నాగరత్నం కాలనీ కి చెందిన మట్టా నాగయ్య సూడి ఆవును గిత్తను సీతానగరం లంకలో పొలాల్లో మేతకుతీసుకెళ్లాడు.గురువారం సాయంత్రం విద్యుత్ సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు అమర్చిన ఫీజు వైర్లకు తగలడంతో షాక్‌కు గురై చనిపోయయి . సూడి ఆవు రూ. లక్ష రూపాయలు విలువ చేస్తుందని నాగయ్య వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

# కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శించడం హాస్యస్పదం

- **నల్లమిల్లి వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండన**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 22:** స్వాతంత్ర ఉద్యమం నుంచి అనంతరం దశాబ్దాల పాటు దేశపాలన సాగించి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకున్న కాంగ్రెస్ పార్టీని, పార్టీ అగ్ర నాయకులను బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించడం హాస్య స్పదమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడ వెంకట్ ఎద్దేవా చేశారు. స్థానిక కంభాల చెరువు కన్వెన్షన్ హాల్లో శుక్రవారం మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఇటీవల నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీని, మీడియో నాయకులపై చేసిన విమర్శలను ఖండించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయ పార్టీలకు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ మూల స్తంభం అని, పార్టీ నుంచి వచ్చిన వారేనని గుర్తుంచుకోవాలన్నారు. ఏప్పుడు ఏ పార్టీలో తీర్థం పుచ్చుకుంటారో తెలియని నల్లమిల్లి బిజెపి పార్టీలో అగ్ర నాయకుల, మోడీ మెప్పు పొందుదామని నిరాదార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు పట్టుమని పది సీట్లు రాని బిజెపి కేరళలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే అర్హత లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్ పేరుతో సాధారణ ఎన్నికల్లో గెలవాలని దళితులు, మైనారిటీల ఓట్లు తొలగించే కుట్రకు బిజెపి పాల్పడుతోందని ఆరోపించారు.

రాష్ట్రంలో సర్ పేరుతో జరిగే ఓట్ల తొలగింపు పై తాను సాక్ష్యదారాలతో సహా బహిరంగంగా చర్చకు సిద్ధమని సర్ కన్వీనర్ గా నల్లమిల్లి సిద్ధమా అని సవాల్ చేసారు. మాజీ పీసీసీ సభ్యుడు జ్యేష్ట సతీష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని, తమ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీని, నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ప్రజాప్రతినిధి గా ఉన్నా మల్లికార్జున్ ఖర్గే లను విమర్శిం చడాన్ని ఖండించారు. నల్లమిల్లి కుటుంబంలో నలుగురు నాలుగు పార్టీలని, ఏప్పుడే పార్టీలో ఉంటారో తెలియని నల్లమిల్లివి పసలేని ఆరోపణలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్నాల శ్రీనివాసు మాట్లాడుతూ, బీజేపీ అగ్ర నేతల మెప్పు కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి నల్లమిల్లి రాజకీయంగా దిగజారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదన్నారు.

దేశంలో ఈ సమాజంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతాడ వెంకటేశ్వర రావు, లీలావతి , తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం, ఒత్తిడి నియంత్రణపై పోలీసులకు అవగాహన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మెయిన్ 22:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి "హార్ట్‌ఫుల్‌నెస్ వెల్‌నెస్ మెడిటేషన్" కార్యక్రమం నిర్వహించారు.

స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. చెంచి రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్ర మిషన్ నగర ధ్యాన గురువులు ఎస్. రమణ రాంబాబు లు పోలీసు సిబ్బందికి ధ్యానం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణపై ప్రత్యేక అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా హృదయ ఆరోగ్య పరిరక్షణ, క్రమబద్ధమైన వ్యాయామం, యోగా, ధ్యానం, సమతుల్య ఆహారం, మానసిక ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై నిపుణులు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో 42వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్తిబాబు , జిల్లా పోలీసు అధికారులు, సీఐడీ విభాగం అధికారులు, ఐఆర్ బెటాలియన్ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, ఏపీఎస్పీ ట్రైనీలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com